క్లుప్తంగా

భర్త అదృశ్యంపై ఫిర్యాదు



లక్ష్మీపురం: భార్యాభర్తల మధ్య మనస్పర్థలతో భర్త కనిపించకుండా పోవడంతో అరండల్‌పేట పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. వివరాలు.. శారదాకాలనీకి చెందిన చవన్ గోపి, సండే మార్కెట్‌లో పాత బట్టలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తుంటాడు. భార్య గౌరితో మనస్పర్థలు రావడంతో నెల 25న ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఆచూకి తెలియక పోవడంతో భార్య గౌరి అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఆచూకి తెలిసిన వారు అరండల్‌పేట పోలీస్ స్టేషన్ 0863–2231955, సీఐ ఆరోగ్య రాజు 8688831332 లకు సమాచారం అందించాల్సిందిగా కోరారు

అలరించిన భక్తి సంగీత విభావరి



నగరంపాలెం: స్థానిక బృందావన్‌గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై దసరా మహోత్సవాల్లో భాగంగా మంగళవారం భక్తి సంగీత విభావరి నిర్వహించారు. సాయిమారుతీ భజన మండలి ఆధ్వర్యంలో జరగ్గా, పాలక మండలి నిర్వాహకులు జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. గాయకులు వి.మల్లేశ్వరరావు బృందం పలుభక్తి గీతాలు శ్రావ్యంగా ఆలపించారు. కీబోర్డుపై షరీఫ్, తబలాపై విజయ్‌పాల్ వాయిద్యాని అందించారు. అనంతరం కళాకారులను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు.

ఉద్యోగ విరమణ పొందిన ఎస్ఐకు సన్మానం



నగరంపాలెం: ప్రజా రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం విశేష కృషి చేశారని జిల్లా ఏఎస్పీ(పరిపాలన) రమణమూర్తి అన్నారు. ఎస్ఐగా ఉద్యోగ విరమణ పొందిన పి.ఆనందకుమార్‌ను మంగళవారం నగరంపాలెంలోని జిల్లా పోలీస్ కార్యాలయ(డీపీఓ) ఆవరణలోని హాల్‌లో సత్కరించారు. కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా జీవించాలని పోలీస్ అధికారులు అన్నారు. ఆర్ఐలు శ్రీహరిరెడ్డి, సురేష్, శ్రీనివాసరావు, శివరామకృష్ణ పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతి పొందిన ముగ్గురు ఎస్ఐలు


ఎస్ఐలుగా ఉద్యోగోన్నతి పొందిన ఎ.భాస్కరరావు, జి.ప్రసాద్, డి.శ్రీనివాసరావు మంగళవారం నగరంపాలెంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. విధి నిర్వహణలో సమర్థంగా విధులు నిర్వహించాలని ఎస్ఐలకు జిల్లా ఎస్పీ సూచించారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జీఓను రద్దు చేయాలి

నెహ్రూనగర్: రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు ఇచ్చిన జీఓను వెంటనే రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సీహెచ్ శశికుమార్ మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణతో సంవత్సరానికి 127 మెడికల్ సీట్లు కోల్పోతారని, దీని వలన దళిత, గిరిజన విద్యార్థులు డాక్టర్లు అయ్యే పరిస్థితులు ఉండావని ఆందోళన వ్యక్తం చేశారు.

దుర్గాదేవిగా అమ్మవారి దర్శనం


ఆర్.అగ్రహారం కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో దుర్గాదేవి అలంకారం


మారుతీనగర్‌లోని శ్రీకంచి కామకోటి పీఠ శ్రీమారుతీదేవాలయంలో దుర్గాదేవిగా..


ఆర్.అగ్రహారంలో సంతాన లక్ష్మీదేవిగా..


ఏటుకూరు రోడ్డు ఎన్‌క్లేవ్‌లో దుర్గాదేవిగా..


ఎస్‌వీఎన్‌కాలనీలో దుర్గాదేవిగా..


కొత్తపేట జగన్నాథ స్వామి దేవస్థానంలో జయలక్ష్మీదేవిగా..


విద్యానగర్ శ్రీసాయిసన్నిధానంలో దుర్గాదేవిగా..


కొరిటెపాడులో దుర్గాదేవి వేషధారణలో ఆకట్టుకున్న కళాకారిణి

నగరంపాలెం: నగరంలోని దసరా వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నారు. దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా మంగళవారం అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను అందించారు. సువాసినులతో కుంకుమార్చనలు, సాయంత్రం దంపతులతో అమ్మవారి సహస్రనామ పూజలు నిర్వహించారు.

గుంటూరు ఎడ్యుకేషన్: మల్లికార్జునపేటలోని శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామివారి దేవస్థానంలో మంగళవారం భ్రమరాంబ అమ్మవారు శ్రీకనకదుర్గమ్మగా భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక హారతులు ఇచ్చారు.


బృందావన్‌గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో దుర్గాదేవిగా అమ్మవారు


అరండల్‌పేట శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో దుర్గాదేవిగా..


సిద్ధార్థనగర్ కనకమహాలక్ష్మీ మందిరంలో దుర్గాదేవిగా..


వికాస్‌నగర్ షిరిడి సాయి మందిరంలో దుర్గాదేవిగా..


మల్లారెడ్డినగర్‌లో దుర్గాదేవిగా..


సంపత్‌నగర్ శారదా పరమేశ్వరి దేవస్థానంలో..


లాలాపేట దేవస్థానంలో జయలక్ష్మిదేవిగా..


రెడ్లబజార్ దేవస్థానంలో దుర్గాదేవిగా..


మల్లికార్జునపేట శివాలయంలో కనకదుర్గమ్మవారు

అమెరికాకు లొంగుబాటు విధానాన్ని విడనాడాలి

మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు

లక్ష్మీపురం: భారత దేశంలోకి అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటే దేశ వ్యవసాయ రంగానికి ఉరితాడు బిగించినట్టేనని మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు ఆందోళన వ్యక్తం చేశారు. బ్రాడీపేటలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో అమెరికా సుంకాలు– దేశంపై ప్రభావం అనే అంశంపై మంగళవారం సదస్సు నిర్వహించారు. సదస్సుకు సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ఆక్వా ఎగుమతులపై 60 శాతం అమెరికా సుంకాల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా పరిశ్రమ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో 6.5 లక్షలు, మన రాష్ట్రంలో 4.5 లక్షల ఆక్వా రైతులు నష్టాలు చూస్తున్నారన్నారు. ఆక్వా అనుబంధ పరిశ్రమల్లోనూ లక్షల మంది ఉపాధి క్షీణిస్తుందని చెప్పారు. అదే విధంగా ఇండియాలో తయారయ్యే దుస్తుల్లో 65 శాతం అమెరికాకు ఎగుమతి అవుతాయని, ఇప్పుడు ఈ రంగం కూడా సంక్షోభంలో ఉందన్నారు. తాజాగా సినిమాలపై వందశాతం సుంకాలు ప్రకటించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్మా, డైమండ్స్, చెప్పులు, వ్యవసాయ రంగాలు కూడా నష్టపోతున్నాయన్నారు. అమెరికా సుంకాలను చైనా ధీటుగా ఎదుర్కొంటే భారత దేశం మాత్రం నోరుమెదపట్లేదని పేర్కొన్నారు. అమెరికా కోసం మోదీ దేశ ప్రయోజనాలను కూడా తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. ఇప్పుడు అమెరికాలో భారీగా పండించే మొక్కజొన్న అలాగే పాల పొడి, కాటన్‌ను దిగుమతి చేసుకోవాలనే షరతుకు భారతదేశం ఒప్పుకోవాలని ఒత్తిడి చేస్తుందన్నారు. ఇదే జరిగితే భారత దేశానికి కోలుకోలేని నష్టం జరుగుతందన్నారు. 60 శాతంపైగా ప్రజలు ఆధార పడిన వ్యవసాయ రంగంలో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొటుందని, గ్రామీణ ప్రజలు ఉపాధి కోల్పోతారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అమెరికాతో అంటకాగే విధానానికి స్వస్తి పలికి మనకు సహకరించే దేశాలతో సంబంధాలు మెరుగుపరుచుకోవాలని, ముఖ్యంగా దేశీయ మార్కెట్లను అభివృద్ధి చేసుకోవాలని, వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రొఫెసర్ డీఏఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 2016 ఎన్నికల నుంచే ట్రంప్ సంకుచిత విధానాన్ని పాటిస్తున్నాడని అన్నారు. ఒకప్పుడు ఫ్రీ ట్రేడ్ అని, ఇప్పుడు సుంకాలు వేస్తున్నారన్నారు. దేశాల మధ్య ఎగుమతులు, దిగుమతులు అసరాల ప్రాతిపదికన కాకుండా రాజకీయ అంశాలకే ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. ట్రంప్ అనుసరిస్తున్న విధానాలనే దేశంలో మోదీ అనుసరిస్తున్నాడని అన్నారు. సుంకాల నేపథ్యంలో రాబోయే కాలంలో దేశానికి జరుగుతున్న నష్టాన్ని, పరిణామాలను ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. సదస్సులో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.నళినీకాంత్ పాల్గొన్నారు.

పేద మహిళలకు చీరల పంపిణీ



పట్నంబజారు: శాసనమండలి సభ్యులు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి జన్మదిన వారోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, జిల్లా సంయుక్త కార్యదర్శి దర్శనపు కిరణ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక గుండారావుపేటలో పేద మహిళలకు చీరల పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్ మాట్లాడుతూ రాజకీయంగా లేళ్ల అప్పిరెడ్డి ఆలోచనలు ఎప్పుడూ ఎంతో ఉన్నతంగా ఉంటాయని తెలిపారు. రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఎమ్మెల్సీ అప్పిరెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలన్న ఆకాంక్షించారు. విద్యార్థి విభాగం నేతలు విఠల్, వినోద్, గంటి, రవి, జగదీష్, బాజి, కరీం, రాజేష్, అజయ్, సాజిద్, వినోద్, రూబి, ఫజల్ పాల్గొన్నారు.

2న మద్యం, మాంసం విక్రయాలు నిషేధం

పొన్నూరు: రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అక్టోబర్ 2వ తేదీన గాంధీ జయంతి పురస్కరించుకుని పట్టణంలో చికెన్, మటన్, చేపల విక్రయాలను నిషేధించినట్లు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ల రమేష్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పొన్నూరు ఎక్సైజ్ కార్యాలయం పరిధిలోని బార్ అండ్ రెస్టారెంట్లు, వైన్ షాపులలో అక్టోబర్ 2న మద్యం విక్రయాలు నిలుపుదల చేయాలని ఎక్సైజ్ సీఐ రమేష్ తెలిపారు. గురువారం మద్యం విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

CORRIGENDUM

This is to inform all of you that my client Vudumula Srinivasa Reddy, S/o. Late Murthi Reddy, R/o.8th lane, Shop Employees Colony, Guntur-1, has published the add dt., 30-09-2025 with regard to missing of documents in that add by mistakenly the name is noted as Yeruva Tirupathi Reddy instead of Yeluri Tirupathi Reddy, the same is considered accordingly.

V.CHANDRA SEKHARA REDDY, Advocate
GUNTUR. Cell: 7013267626, 9160260485.

క్యాన్సర్‌కు మనోధైర్యమే మందు

డాక్టర్ టి.సిహెచ్.కోటేశ్వరరావు


మాట్లాడుతున్న డాక్టర్ కోటేశ్వరరావు

గుంటూరు మెడికల్: ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న భూతం క్యాన్సరేనని, ఆ మహమ్మారిని ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీం (సీజీహెచ్ఎస్) చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి.సి.హెచ్.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా మంగళవారం గుంటూరు నగరంపాలెంలోని సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ కేంద్రంలో 'ఒమేగా హాస్పిటల్' వారి సౌజన్యంతో క్యాన్సర్‌పై మహిళలకు అవగాహన, ఉచిత పరీక్షలు నిర్వహించారు. ప్రారంభోత్సవ సభలో డాక్టర్ టి.సిహెచ్.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆధునిక జీవన శైలి, క్రమరహిత ఆహారపు అలవాట్లు, జంక్ ఫుడ్ వినియోగం, కాలుష్యంతో క్యాన్సర్ కేసులు విజృంభిస్తున్నాయని పేర్కొన్నారు. చిన్న, పేద ధనిక, పల్లెలు, పట్నాలు అనే తేడా లేకుండా క్యాన్సర్ సునామి ప్రమాద ఘంటికలు మొగిస్తుందని చెప్పారు. క్యాన్సర్ భయం రోగి మనసును, శరీరాన్ని, ఆత్మను దెబ్బ తీస్తుందన్నారు. క్యాన్సర్ వ్యాధి సోకిన వారికి జీవితం మీద ఆశలు కల్పిస్తూ, వ్యాధి గ్రస్తుల్లో మనో ధైర్యం నింపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. వ్యాధి నివారణ చికిత్సపై అవగాహన పెంచాలన్నారు. కుటుంబం, సమాజం, వైద్యులు క్యాన్సర్ రోగులకు ప్రతి దశ లో జయిస్తాననే మనో నిబ్బరం కలిగించాలని కోరారు. సరైన కౌన్సెలింగ్‌తో, రోగి మనసు, శరీరం, ఆత్మ కోలుకునే సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. క్యాన్సర్‌పై భయాన్ని తొలగించినప్పుడే, రోగి త్వరగా కోలుకోగలడని కోటేశ్వరరావు తెలిపారు. ఒమేగా హాస్పిటల్ రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ పి.గీతా రుక్మిణి మాట్లాడుతూ ప్రతి మహిళ ఎడాదికొకసారి రొమ్ము, గర్భాశయ పరీక్షలు చేయించుకోవాలన్నారు. క్యాన్సర్ ముప్పును ముందుగానే గుర్తిస్తే, నివారణ అతి సులభమన్నారు. ఉచిత క్యాన్సర్ శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం 54 మంది మహిళలకు బ్రెస్ట్, పాప్ స్మియర్ పరీక్షలు నిర్వహించి, క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిజిహెచ్ఎస్ నర్సింగ్ ఆఫీసర్ హేమా సుందరి, ఫార్మాసిస్టులు అయేషా, సునీల్, సిబ్బంది కె. మురళీకృష్ణ, రామారావు, మోహన్, వెంకటేశ్వర్లు, మక్బుల్, రత్నరాజు ఒమేగా డాక్టర్లు ఎస్. శుభశ్రీ, వంశీకృష్ణ, మేనేజర్ కె.బాపు రెడ్డి, నర్సింగ్ స్టాఫ్ గీతా, దివ్య, దుర్గా భవాని, అలేఖ్య, శేష సాయి పాల్గొన్నారు.

ప్రతి గ్రామ పంచాయతీకి కిసాన్ మోర్చా కమిటీ


మాట్లాడుతున్న చిగురుపాటి కుమార్ స్వామి


గుంటూరు మెడికల్: ప్రతి గ్రామంలో కిసాన్ మోర్చా కమిటీలు ఏర్పాటు చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమార్ స్వామి కోరారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జోనల్ సమావేశాలు మంగళవారం నిర్వహించారు. కుమార్ స్వామి మాట్లాడుతూ మండల, జిల్లా స్థాయిలో బలమైన కమిటీలు ఏర్పడితేనే ప్రతి రైతు సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్నారు. కష్టపడి పనిచేసే రైతు నాయకులను భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీల్లోకి తీసుకుంటామని వివరించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కిసాన్ మోర్చా మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సీనియర్ నాయకుడు కొత్తూరు సుబ్బారావు మాట్లాడుతూ చిగురుపాటి కుమార్ స్వామి అనుభవజ్ఞుడైన నాయకుడు, ఆయన నాయకత్వంలో కిసాన్ మోర్చా గ్రామ స్థాయి వరకు పటిష్టంగా ఏర్పాటవుతుందని అభిప్రాయపడ్డారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రైతుల సమస్యలు వినిపించేలా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో బలమైన కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామ పంచాయతీ కమిటీల రాష్ట్ర కన్వీనర్ వై.వి. సుబ్బారావు, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ అనిత, గుంటూరు జిల్లా పార్లమెంటు సంయోజకుడు భీమినేని చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బజరంగ్ రామకృష్ణ, దేసు సత్యనారాయణ, తోట శ్రీనివాసరావు, కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో పాఠశాల అభివృద్ధికి కృషి

పెదకాకాని: శ్రీ ప్రోలయ వేమన జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నామని పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి నంబూరు నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని నంబూరు ఎస్‌పీవీ జెడ్పీహెచ్ స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం కార్యాలయంలో మంగళవారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షుడు ఈమని ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించగా, సంఘం ప్రధాన కార్యదర్శి నంబూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఘనంగా ప్లాటినం జూబ్లీ వేడుకలు జరిగాయన్నారు. ఈ వేడుకలకు గుర్తుగా పాఠశాలలో నూతన భవనం నిర్మించడంతో పాటు విద్యార్థులకు సౌకర్యవంతంగా సిమెంట్ ఫ్లోరింగ్ చేయించడం జరిగిందన్నారు. అన్ని విధాలా నిబంధనల ప్రకారం నూతన కమిటీ ఏర్పడిందన్నారు. కొందరు వ్యక్తులు వ్యక్తిగత స్వార్థంతో పదవుల కోసం నూతన కమిటీపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు పరువు నష్టం కేసు వేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థుల సంఘం గౌరవ అధ్యక్షుడు తాలాబంధుల తాతయ్య, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పి.చిరంజీవి, అన్నపురెడ్డి బ్రహ్మారెడ్డి, పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అందరిచూపు ఆర్గానిక్ వైపే..

- ఉత్పత్తులకు పెరుగుతున్న ఆదరణ
- ఆరోగ్యంపై శ్రద్ధతో ఆర్గానిక్ ఉత్పత్తులకు గిరాకీ


ఆర్గానిక్ ఉత్పత్తులు

గుంటూరు మెడికల్: వ్యాధులు వచ్చాక బాధపడడం కంటే రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే మేలు అనే వైద్యుల సూచనలను ప్రజలు వంటబట్టించుకుంటున్నారు. అందులో భాగంగా, రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులతో పండించిన పంటల వలన అనారోగ్యాలు వస్తున్నాయని ముందస్తు చర్యల్లో భాగంగా సేంద్రీయ ఎరువుల ద్వారా(ఆర్గానిక్) పండించిన ఆహార పదార్థాల వైపు మొగ్గు చూపిస్తున్నారు. కొంతకాలంగా ఆర్గానిక్ ఉత్పత్తుల అమ్మకాలు పెరగడంతో గుంటూరు నగరంలో 20కుపైగా ఆర్గానిక్ ఉత్పత్తుల దుకాణాలు వెలిశాయి.

ఆర్గానిక్ ఫుడ్ అంటే

సేంద్రీయ ఆహారాన్ని ఆర్గానిక్ ఫుడ్ అని పిలుస్తారు. సింథటిక్ కెమికల్స్, హానికరమైన పెస్టిసైడ్స్, పెట్రోలియం ఆధారిత ఫర్టిలైజర్స్ ఉపయోగించకుండా పండించిన ఆహార పదార్థాలనే ఆర్గానిక్ ఫుడ్‌గా పిలుస్తున్నారు. పంటలు సేంద్రీయ ఎరువులతో పండించడం ద్వారా వ్యాధులు దరిచేరకుండా ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఆర్గానిక్ పదార్థాల్లో పోషహార పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. క్రిమి సంహారక మందులు పండించే సమయంలో వినియోగించకపోవడం వలన గుండె జబ్బులు, క్యాన్సర్, ఇతర వ్యాధులు దరిచేరవు. ఆహార పదార్థాలతోపాటు, వాతావరణ కాలుష్యాన్ని ఆర్గానిక్ ఉత్పత్తుల ద్వారా తగ్గించవచ్చు. ఆర్గానిక్ పదార్థాలు తినేందుకు చాలా రుచిగా ఉండటంతో ప్రజలు వాటిని కొనుగోలు చేసేందుకు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు.

లభించే ఉత్పత్తులు

నిత్యం ఇళ్లల్లో ఉపయోగించే పప్పుదినుసులు, పసుపు, కారం, గోధుమ పిండి, నూనెలు, టూత్ పేస్టు, సబ్బులు, పౌడర్లు, టీ పొడి, కాఫీ పొడి, సౌందర్య సాధనాలు, షాంపులు, ఇల్లు, మరుగుదొడ్లు శుభ్రం చేసుకునేందుకు వినియోగించే ఆయిల్స్, బలాన్ని చేకూర్చే మందులు కూడా మార్కెట్‌లో లభిస్తున్నాయి. వీటి ధరలు రసాయన ఉత్పత్తుల ధరల కంటే తక్కువ మొత్తంలో ఉండటంతో ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. వస్త్రాలు, చెక్కులు, బూట్లు, బ్యాగులు, ఇంట్లో వినియోగించే ఇతర ఉత్పత్తులు ఆర్గానిక్‌లో లభిస్తున్నా వీటికి ధర తక్కువగా ఉండటంతో తక్కువ మొత్తంలో ఉత్పత్తులు అమ్ముడవుతున్నాయి.

ఆరోగ్యంపై అవగాహన ఉండాలి



ఆధునిక జీవన శైలి వలన ప్రస్తుతం ప్రజలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారు. ఆరోగ్యంపై అవగాహన ఉన్న వారు, వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా ఆహారం చాలా కీలకం. ఆహార పదార్థాలు నాణ్యమైనవి తీసుకోవడం ద్వారా వ్యాధులు దరి చేరవు. ఈనేపథ్యంలో ఎక్కువ మంది ప్రజలు ఆర్గానిక్ ఉత్పత్తుల వైపు దృష్టి సారించారు. సేంద్రీయ ఆహారం వినియోగించడం ద్వారా కల్తీని నిరోధించవచ్చు.

– డాక్టర్ నరేంద్ర వెంకటరమణ,
సీనియర్ ఫిజీషియన్, గుంటూరు



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్‌లోన్స్ సెంటర్ (RACPC), 26-1-52, కొన్నవారితోట, గుంటూరు-522004.
ఫోన్ : 0863-2337730, మెయిల్ ఐడి: sbi.05256@sbi.co.in

Rule 8(1) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత మరియు సహ-ఋణగ్రహీత యొక్క లీగల్ వారసులు: 1. శ్రీ మిరియాల బాల సురేష్ (ఋణగ్రహీత),** తండ్రి: పాల్, డోర్ నెం.11-820, కొత్త డోర్ నెం.134-3-610, 2వ లైన్, మునుస్వామి నగర్, అమరావతి రోడ్డు, నగరాలు, గుంటూరు – 522034. **2. శ్రీ మిరియాల బాల సురేష్,** తండ్రి: పాల్ (**శ్రీమతి మిరియాల జ్యోతి (సహ-దరఖాస్తుదారు) గారి చట్టరీత్యా వారసుడు**), డోర్ నెం.11-820, కొత్త డోర్ నెం.134-3-610, 2వ లైన్, మునుస్వామి నగర్, అమరావతి రోడ్డు, నగరాలు, గుంటూరు – 522034. **3. శ్రీ మిరియాల ఇచ్ఛయత్,** తండ్రి: బాల సురేష్(**శ్రీమతి మిరియాల జ్యోతి (మరణించినారు) గారి చట్టరీత్యా వారసుడు**), డోర్ నెం.11-820, కొత్త డోర్ నెం.134-3-610, 2వ లైన్, మునుస్వామి నగర్, అమరావతి రోడ్డు, నగరాలు, గుంటూరు – 522034. **4. శ్రీ మిరియాల ఇజయోచ్,** తండ్రి: బాల సురేష్(**శ్రీమతి మిరియాల జ్యోతి (మరణించినారు) గారి చట్టరీత్యా వారసుడు**), డోర్ నెం.11-820, కొత్త డోర్ నెం.134-3-610, 2వ లైన్, మునుస్వామి నగర్, అమరావతి రోడ్డు, నగరాలు, గుంటూరు – 522034 వారు **తేది: 30-06-2025** నాటికి **రూ.77,60,698/-** (అక్షరాల డెబ్బై ఏడు లక్షల అరవై వేల ఆరు వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.30-06-2025**న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది మరియు **తేది.29.07.2025**న దినపత్రికలలో ప్రచురించబడినది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.29-09-2025**న **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది: 30-06-2025** నాటికి **రూ.77,60,698/-** (అక్షరాల డెబ్బై ఏడు లక్షల అరవై వేల ఆరు వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఏదైన మొత్తములు చెల్లించినచో తీసివేయబడును) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జికి లోబడి వుంటుందని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/సహ-ఋణగ్రహీత యొక్క లీగల్ వారసులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

శ్రీ మిరియాల బాల సురేష్, తండ్రి : పాల్ గారికి చెందిన ఆస్తి: షెడ్యూల్: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, ప్రస్తుతం కొరిటెపాడు సబ్ డిస్ట్రిక్ట్, గోరంట్ల గ్రామ పంచాయితీ ఏరియా, ప్రస్తుతం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, మునుస్వామి నగర్ ఏరియా, కొరిటెపాడు డి.నెం.150/3 లోని 268 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉత్తరం వైపున 134 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం మరియు అందు నిర్మించిన గ్రౌండ్, మొదటి, రెండు & మూడు అంతస్తులతో కూడిన, అసెస్మెంట్ నెం.2829, డోర్ నెం.11-820తో గల ఆర్‌సిసి భవనం. **హద్దులు: తూర్పు:** శెట్టి శ్రీనివాసరావు గారికి చెందిన ఆస్తి – 32'9", **దక్షిణం:** మిరియాల బాల కుమార్ గారికి చెందిన ఆస్తి – 36'0", **పడమర:** రోడ్డు – 32'9", **ఉత్తరం:** సీతారామమ్మ గారికి చెందిన ఆస్తి – 36'0".
ఈ హద్దులలోని విస్తీర్ణం 134 చ॥గ॥లు లేదా 112.03 చ॥మీ॥ల స్థలం మరియు అందు నిర్మించిన గ్రౌండ్, మొదటి, రెండు & మూడు అంతస్తులతో కూడిన ఆర్‌సిసి భవనం.
(రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం.4259/2012, తేది.26-07-2012 ప్రకారం)

తేది : 29-09-2025 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

